


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

మంగళవారం | 6 మే 2025


# రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**ప్రజల అర్జీలకు తొలి ప్రాధాన్యత - అర్హులందరికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు**

**ప్రత్యేక గ్రీవెన్స్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**'ప్రత్యేక గ్రీవెన్స్'లో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి**



పొన్నలూరు, మేజర్‌న్యూస్ : క్షేత్ర స్థాయిలో నెలకొని ఉన్న రెవెన్యూ తదితర ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం పొన్నలూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలు, సాగు, త్రాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో మంత్రి స్వామి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. కొండపి నియోజకవర్గ



పరిధిలోని సమస్యల పరిష్కారానికి మండలాల వారీగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుచున్నదని, అందులో భాగంగా ఈనెల 3న మర్రిపూడి మండల కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహించగా 250కి పైగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరిగిందన్నారు. వాటిలో 100కి పైగా రెవిన్యూ సమస్యలేనని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రోజు పొన్నలూరులో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఇంటి పట్టాలు మంజూరు, అక్రమ రిజిస్ట్రేషన్స్, మిటేషన్‌పై అర్జీలుం రావడం జరిగిందని, అలాగే విద్యుత్ కేబుల్స్, ట్రాన్స్ఫర్మర్స్, స్తంభాలు మార్పుపై, అలాగే పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి సైడు మురుగు కాలువల నిర్మాణాలపై అర్జీలు రావడం జరిగిందని మంత్రి తెలిపారు. వచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలన చేసి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆర్జీల పరిష్కారానికి అవసరమైతే జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు లబ్దిదారులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మండలాల వారీగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మానాయక్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి పార్థసారథి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్‌నాయక్, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఒంగోలును సుందరంగా తీర్చిదిద్దుతాం

**ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తాం**

**పార్కులన్నీ ఆధునీకరించి అభివృద్ధి చేస్తాం**

**రామ్‌నగర్‌లో గ్రీన్ బెల్ట్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ తెలిపారు. నగరంలోని 15వ డివిజన్ లోని రామ్‌నగర్ నందు ఏర్పాటు చేయనున్న గ్రీన్ బెల్ట్‌కు మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఒంగోలుకు అపార్ట్‌మెంట్ కల్చర్ వస్తున్న నేపథ్యంలో ఆయా కుటుంబాలు సంతోషంగా ఆనందంగా గడపటానికి నగరంలో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న



ట్లు తెలిపారు. అందులో భాగంగానే రామ్ నగర్ వద్ద ఈ గ్రీన్ బెల్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలి పారు. నగరంలో ఉన్న పార్కులన్నీ త్వరలో ఆధునీకరించి అభివృద్ధి చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతపల్లి గోపి, పార్టీ ముఖ్య నేతలు, మున్సిపల్ ఉద్యోగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ప్రకృతి విపత్తులను ధీటుగా ఎదుర్కోవాలి

**ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకృతి విపత్తుల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం, గాలి దుమారం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సోమవారం అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇలాంటి విపత్తుల సమయంలో గ్రామస్థాయి సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆమె స్పష్టం చేశారు. పిడుగుపాటుకు దారితీసే పరిస్థితులు, ఆయా సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. డప్పు చాటింపుతోపాటు ప్రసార మధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వాతావరణ మార్పులపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు వస్తున్న హెచ్చరికలను గమనించి ఆయా విషయాలను ప్రజలకు చేరవేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సాగునీటి చెరువులు ఆక్రమణ గురికానివ్వొద్దు

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి**

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లాలో సాగునీటి చెరువులను ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు, తాగునీటి చెరువులు ఆక్రమణల గురవుతున్నట్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలలో అర్జీలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. జిల్లాలో సాగునీటి తాగునీటి చెరువులు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సర్వే శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టి గ్రామ పెద్దల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేయాలని చెప్పారు. చెరువులకు హద్దులు నిర్ణయించిన తర్వాత బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి



జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని చెప్పారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ ముగిసినందున రైతుల నుండి నీటి పన్ను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, విద్యా శాఖ అధికారి పురుషోత్తం పాల్గొన్నారు.



# ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏపిటిఎఫ్ నిరసన




కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యా సంస్క రణల పేరిట పాఠశాలల పునర్వ్యవస్థీకరణ పేరిట విద్యారంగాన్ని ప్రయోగశాలగా మార్చవద్దని ప్రాథమిక పాఠశాలలను రక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఐ.విజయ సారథి డిమాండ్ చేశారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం కనిగిరి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్ర మం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐ విజయ సారథి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఎస్జీటీ లను కేటాయించాలని,ప్రాథమిక తర గతులను హైస్కూళ్లకు అనుసంధానం చేసే విధా నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం 9 పాఠశాలల విధానాన్ని ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. కనిగిరి మండల శాఖ అధ్యక్షులు ఏ హజరత్ రెడ్డి మాట్లాడుతూ హై స్కూల్లో 45 మంది విద్యార్థులు దాటిన తర్వాత రెండవ సెక్షన్ ని అనుమతించాలని,ప్రతి హై స్కూల్ కు రోలుతో నిమిత్తం లేకుండా ప్రధానోపాధ్యాయుల పోస్టు, పిడి పోస్టు కేటాయించాలని తెలిపారు. ఫౌండేషన్ స్కూల్స్ వ్యవస్థను రద్దు చేయాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెం ట్లను కొనసాగించాలని, అర్హత కలిగిన అన్ని యూపీ స్కూల్స్ కొనసాగించాలని, పెండిం గ్‌లో ఉన్న 3 డీఏలు విడుదల చేయాలని, 11వ పీఆర్సీ ఆర్థిక బకాయిలు విడుదల చే యాలనీ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయా లని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసనలో కనిగిరి జోన్ ఎపిటిఎఫ్ నాయకులు కెవి సుబ్బయ్య, షేక్ హుస్సేన్, కె.రామ్మోహన్, ఎన్‌వి నారాయణ, యన్.రమేష్ బాబు, ఒంగోలు వెంకటేశ్వర్లు, పి.అరుణ, ఎన్.సంధ్యారాణి, సయ్యద్ సల్మా, షేక్ రంజాన్ బి, నాగమల్లేశ్వరి, మచ్చ ప్రసాదు, పూజల వెంకటకృష్ణ, హరిబాబు, దండే శ్రీనివాసులు, జి.వెంకటేశ్వర్లు, ఇండ్ల ప్రసాద్, కె.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్‌చంద్రకు సన్మానం



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్ చంద్రను ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గంలో జాయింట్ సెక్రటరీగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రసాద్ చంద్రను శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం ద్వారా సంఘం, ఉద్యోగుల మధ్య ఒక సానుకూల వాతావరణం ఏర్పడుతుందని ఎపి జిఈఎ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు రామన వేంకటేశ్వర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ప్రసాద్ చంద్ర మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడటం, వారి సమస్యలను పరిష్కరించడం, సంఘం కార్యకలాపాలను నిర్వహించడంలో సహాయపడ తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎం.రమేష్ బాబు, కార్యదర్శి జి.వి.సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మస్తాన్ వలి, గోపీనాథ్ సంఘం సభ్యులు పంచాయతీ సెక్రెటరీ రాజేష్, ప్రజా రవాణా శాఖ ఉద్యోగి వి.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఎల్లమ్మ అమ్మవారి 26వ వార్షికోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఎల్లమ్మ అమ్మవారి 26వ వార్షికోత్సవ సందర్భంగా బ్రహ్మశ్రీ యారాసు నాగార్జున శాస్త్రి, దేవన శ్రీనివాసరావు అర్చకులచే శ్రీ ఎల్లమ్మ అమ్మవారికి 'కలశ స్థాపన' శ్రీ మహాగణపతి పూజ 10.02 గం.లకు నిర్వహించడంతో పాటు అమ్మవారికి అభిషేకాలు ఉదయం 11 గంటలకు పిచ్చుక శ్రీనివాసరావు ధర్మపత్ని హైమావతి దంపతులచే కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు వచ్చిన భక్తులుగా అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చివరి భాగంగా సాయంత్రం 7గంటలకు బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పేరి శెట్ల కోటేశ్వరరావు, ప్రెసిడెంట్ పేరక బ్రహ్మానందం, వైస్ ప్రెసిడెంట్ పిచ్చుక వెంకట సుబ్బారావు, సెక్రటరీ పిచ్చుక శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ పింజల వెంకటేశ్వరరావు, దోగుపర్తి మారుతి వరప్రసాద్, కోశాధికారి పిచ్చుక హనుమంతరావు, కార్యవర్గ సభ్యులు పిచ్చుక వాసు కుమార్ (భజన ఆర్గనైజర్) ప్యారగా సోమ సుందర్ రావు, బొగ్గుల హరిప్రసాద్, లేళ్ల కోట సుబ్బారావు, పత్తిపాటి సహాయకృష్ణ, పసుమర్తి ఆదిమూలం, పింజల హేమ సుందర్ రావు, కర్ణ సురేష్ బాబు, దూగుపత్తి హరిబాబు, గుత్తి భవాని శంకర్, పట్టాభి పవన్ కుమార్, దూగుపర్తి బాలసుబ్రమణ్యం, పిచ్చుక సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన కాటి కమలాకర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి నేటి దినపత్రిక సూర్య డైరీ అందజేశారు బాపట్ల జిల్లా నేటి దినపత్రిక సూర్య స్టాఫ్ రిపోర్టర్ కాటి కమలాకర్. సోమవారం జిల్లా బ్యూరో గా బాధ్యతలు స్వీకరించిన కమలాకర్ జిల్లాలోని ప్రజా సమస్యలను నేటి దినపత్రిక సూర్య ద్వారా అధికారులకు చేరవేసి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు సహకారం అందించాలని కోరారు.

## 7న కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: శ్రీచక్రసహిత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఈనెల 7వ తేదీ జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహక అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలి పారు. ఉదయం సుప్రభాత సేవ, గోపూజ, గుండ్లకమ్మ నది నుంచి ఊరేగింపుగా జలాలతో ప్రదర్శన, హెూమం, పూర్ణా హుతి, పుష్పయాగం, నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయ ంత్రం సామూహిక కుంకుమార్చన జరుగుతుందన్నారు. భక్తులు భారీసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చిన్నదోర్నాలలో ఫీవర్, లార్వా సర్వేలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని చిన్న దోర్నాల గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి నారెడ్లా మధుసూదనరావు ఆదేశాల మేరకు చిన్న దోర్నాలలో ఫీ వర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహి ంచారు. కీటక జనిత వ్యాధుల నియంత్రణ పద్ధతులు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులూ సోకకుండా వుండాలంటే ఇంట్లో పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, ఫ్రిజ్‌లు, టైర్లు, కొబ్బరిబోండాల్లా, ప్లాస్టిక్ వ్యర్థాలు, కూలర్‌లు, కుండలు, డ్రమ్ములు మొదలైన వాటిలో ప్రతి శుక్రవారం నీరు పారబోసి శు భ్రంగా తుడిచి ఎండబెట్టి వాడుకోవాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్దులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్ర్యమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, ఆరోగ్య కార్యకర్త కే.వీ.రాణి, ఆశా కార్యకర్త ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో 15వ రోజు వేసవి శిక్షణ తరగతులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దోర్నాల గ్రంధాలయంలో ఉచిత వేసవి శిక్షణ తరగతులలో భాగంగా సోమ వారం 15 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన డం జరిగింది. ముందుగా వేసవి శిక్షణ తరగ తులు ప్రారంభం నుండి ఈరోజు వరకు నేర్చు కునినటువంటి వాటికి పరీక్ష నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహిం చడమైనది. తదుపరి ఫ్యాకల్టీ బి.ఆదిలక్ష్మి విద్యార్థిని విద్యార్థులకు బోర్డు మీద డ్రాయింగ్ గీపించడం జరిగినది. తదుపరి విద్యార్థినీ విద్యా ర్థులకు చెస్ ఆడించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో అన్నిగ్రంథ పాలకుడు డి. వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగి నది. విద్యార్థిని విద్యార్థులకు ఇంకా ఎక్కువ మంది పాల్గొని వేసవి శిక్షణ తరగతులలో ఫ్యాకల్టీ టీచర్స్ నేర్పినటువంటి వాటిని నేర్చు కొని మంచి విజ్ఞానాన్ని పెంపొం దించుకో గలరని గ్రంథపాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు.

## ఎస్సైను అభినందించిన డాక్టర్ గ్లోరీ యానైట్ సాకర్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందో లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట శివకు మార్ ను మండల నాయకులు వెంక టపతి రాజు సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి, తెలు గుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో లా అండ్ ర్డర్ అమ లు లో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, పోలీసు వ్యవస్థకు పూర్తి స్వేచ్ఛ కల్పించిందని, మహి ళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు చట్టాలను కఠినతరం చేసిందిని, వీటిని అమలు చేయుటలో బాపట్ల జిల్లా పోలీసు వ్యవస్థ పనితీరు చాలా బాగుందని, మరి ముఖ్యంగా చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి, భద్రతలు కాపాడటంలో నూ, లా అండ్ ఆర్డర్ అమలులో పోలీస్ సిబ్బంది ముందున్నారు. శాంతియుతంగా ఉందని ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని అభినందించారు. శాంతి భద్రతలు విఘతాం కల్పించే వారిని, లా అండ్ ఆర్డర్ అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బర్మా జాన్ బాబు, బర్మా శామ్యూల్, బర్మా చంటిబాబు, బర్మా బుల్లయ్య, చందోలు రవి, వడ్లమూడి పండు బాబు, మాట్లాపూడి నిఖిల్, చందోలు జగ్జీవన్ రావు పాల్గొన్నారు.



## ఆటపాటలతో వేసవి విరామం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న శాఖ గ్రంధాలయం సోమవారం పిల్లలకు దేశ భక్తి గేయాలు, నీతి కథలు, సంగీతం, క్యారమ్స్, చెస్, యోగ, ఓరుగామి, డ్రాయింగ్ నందు శిక్షణ ఇవ్వడం జరి గింది. విద్యార్థులు విరివిరిగా పాల్గొని వారి అకడమిక్ విద్యా విధానంతో పాటు మానసిక, సాంస్కృతిక అభివృద్ధిలో భాగంగా వినూత్న రీతిలో పిల్లల స్థాయికి తగ్గట్టు గ్రంథ పాలకురాలు ఎన్.లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు జె.ఎం.శివ ప్రసాద్ శిక్షణ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు విరివిగా పా ల్గొంటూ తోటి విద్యార్థులను కూడా ఎంకరేజ్ చేస్తున్నారు. దాతల సహకారం తో విద్యార్థులకు ప్రతిరోజు బిస్కెట్లు పంపిణీ చేశారు.

## కలెక్టరేట్‌లో వాక్ త్రూ మెటల్ ప్రవేశం కల్పించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: అధిక రుల భద్రతా రీత్యా వాక్ త్రూ మెటల్ ప్రవేశము జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎర్పాటు ఆవశ్య కత ఉందని పలువురు భావిస్తు న్నారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఉన్నటువంటి వాక్ త్రు మెటల్ జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ కార్యాలయంలో కూడా ఒకటి ఏర్పాటు చేసి అధికారులకు భద్రత కల్పించడం ద్వారా వ్యవస్థలు చక్కబడుతాయని పలువురి అభిప్రాయం.

## నూతన విద్యుత్తు స్థంభాలు, తీగలు ఏర్పాటు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఎస్సీలు, బీసీలు నివాసముండే నంబూరిపాలెం వాసులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను ఆ శాఖ అధికారులు పరిష్కరించారు. స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి గతనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా అక్క డకు వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీసుకెళ్లారు. ఆమేరకు విద్యుత్తు శాఖాధికారులు రూ.20లక్షలు వెచ్చించి 65 విద్యుత్తు స్థంభాలు, తీగలు, ఏర్పాటు చేశారు. అవస రమైన మేరకు 63కేవీ స్థానంలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. విద్యుత్తు ఈఈ స్థానికులతో కలిసి సోమవారం స్వీయ పర్యవేక్షణ చేశారు. విద్యుత్తు సిబ్బంది సేవల గురించి ఆరా తీశారు.ఆయనతో పాటు ఏడీఈ దామోదర్, ఏఈ బాలకోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ

సూర్యప్రతినిధి, బాపట్ల

పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. అర్జీదారుల సమస్యలను కులంకషంగా విని వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. చట్ట పరిధిలో విచారించి అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం 51 మంది ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర, పి జి ఆర్ ఎస్ సెల్ ఎస్సై, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పొగాకు రైతులతో ముఖాముఖి

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మంగళవారం సాయంత్రం 3 గంటలకు పర్చూరు నియోజకవర్గ ఉప్పుటూరు గ్రామంలో పర్యటించనున్నారు. బార్లీ పొగాకు రైతు సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించారు. అలాగే పొగాకు కంపెనీ ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించారు. దీంతోపాటు బార్లీ, పొగాకు కొనుగోలు పై ప్రభుత్వం మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేసింది. దీనికి నలుగురు అధికారులతో కూడిన బృందాన్ని పర్యవేక్షించేలా చర్యలు చేపట్టింది. దీని కనుగుణంగా క్షేత్రస్థాయిలో బార్లీ రైతులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకుని పంట కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. రైతు సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం కృషి చేస్తున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్ బ్రహ్మయ్య

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకాశం జిల్లాలో పిడుగులు పడే అవకాశం ఉందని తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. చీమకుర్తి మండలలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పిడుగుపాటుకు గురి కాకుండా జాగ్రత్తలను పాటించి సురక్షితంగా ఉండాలని, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు ఇంట్లోనే ఉండాలని, ఉరుముల శబ్దం వినగానే పొలాలలో పనిచేసే రైతులు బహిరంగ ప్రదేశాలలో పనిచేసే వాళ్లు పశువులు, గొర్రెల కాపరులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, పిడుగు బాధితుడుని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని కోరారు.

## డిప్యూటీ సీఎంపై దుష్ప్రచారం మానుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: డిప్యూటీ సీఎంపై దుష్ప్రచారం మానుకోవాలని జనసేన పార్టీ మార్కాపురం నియోజవర్గ నాయకులు హల్చల్ జహీర్ అలీ కోరారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందూ మతాన్ని టార్గెట్ చేసి పాల్పడిన దాడుల గురించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడితే, ముస్లిం సమాజాన్ని కించపరిచారని నీచంగా వైసీపీ నాయకులు మాట్లాడటాన్ని ఖండించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ముస్లిం ఉగ్రవాదులు వేరు, ముస్లిం సమాజం వేరు ఆ విషయం ప్రతి భారతీయుడు అర్థం చేసుకున్నారని, 2018లో కాకినాడలో ముస్లిం, రెల్లి వర్గాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో, ముస్లింలకు మెరుగైన గుర్తింపు, చేరికను తన పార్టీలోనూ, భవిష్యత్తులో ఏ ప్రభుత్వంలోనూ అందిస్తామని హామీ ఇచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వారి సహకారాన్ని ఆయన గుర్తించి, వారికి గౌరవం మరియు భద్రత కల్పించాలని నొక్కి చెప్పారు, ముస్లింలు దేశంలో కీలక పాత్రధారులు మరియు వారిని కేవలం మైనారిటీ సమూహంగా చూడకూడదని పేర్కొన్నారు. ఇలా విషప్రచారం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ నాడు పరమతాలను అవమానపరిచే విధంగా మాట్లాడలేదు. వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.





# నిత్యం ప్రజల్లో ఉండాలి

**కార్పొరేటర్లు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి**

**నగర ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలి**

**ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కార్పొరేటర్లకు దిశా నిర్దేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్పొరేటర్లు ప్రజలకు జబాబిదారిగా ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. సోమవారం ఒంగోలు పార్టీ కార్యాలయంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణతో కలిసి టిడిపి కార్పొరేటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. పలు విషయాలపై కార్పొరేట్లకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా కార్పొరేటర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి. డివిజన్లలో సమస్యలు ఏమైనా ఉంటే వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## బౌద్ధ స్తూపం అభివృద్ధికి నివేదికలు అందజేయాలి: ఆర్డీవో



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న 12 వ తేదీన బుద్ధ జయంతి వేడుకలను అధికారికంగా బౌద్ధ స్తూపం వద్ద నిర్వహించాలని అధికారులను కోరిన దళిత బుద్ధిష్టు సంఘాలు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ భారత దేశంలోని అతి పురాతనమైన విశిష్టమైన ప్రాధాన్యతను సంతరించుకున్నటువంటి భట్టిప్రోలు బౌద్ధ స్తూపమును అభివృద్ధి చేయాలని, బౌద్ధ క్షేత్రం ప్రాంగణంలో నిలిచిపోయినటువంటి పనులను పూర్తి చేసి విదేశాల నుంచి విచ్చేయుచున్న బౌద్ధ భిక్షవులు నివసించేందుకు నిర్మాణం ప్రారంభించి అసం పూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాలును పూర్తి చేసి, దానిపైన 50 అడుగుల బుద్ధ విగ్రహాన్ని నిర్మిం చాలని, ఆ ప్రాంతంలో ఉన్న చెరువును అభివృద్ధి చేసి బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భట్టిప్రోలు ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని గత సోమవారం స్పందనలో బాపట్ల జిల్లా కలెక్టర్ జి వెంకట మురళిని జై భీమ్ రావ్ భారత పార్టీ నాయకులు మరియు బుద్ధిష్టు సంఘాలు కోరిన విషయం విధితమేనని వారు తెలిపారు.

జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకులు బౌద్ధ సంఘాల వినతి పై స్పందించిన జిల్లా కలెక్టర్ మే 12న బౌద్ధ క్షేత్ర ప్రాంతంలో బుద్ధ జయంతి నిర్వహించడానికి మరియు బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పైన రేపల్లె ఆర్డిఓ జిల్లా పంచాయతీ అధికారి జిల్లా టూరిజం ఆఫీసర్ పంచాయతీరాజ్ అధికారులు స్వయంగా పరిశీలించి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పైన నివేదికలు అందించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం అధికారులు బౌద్ధ క్షేత్రంలో పర్యటించి దళిత ప్రజా సంఘాలు బుద్ధిష్టు సంఘాల నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు 2016 లో నాటి శాసనసభ్యులుగా ఉన్న, ప్రస్తుత వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం అభివృద్ధికి 80 లక్షల నిధులతో పర్యాటకంగా మార్చడానికి ప్రణాళికను తయారు చేయించి తొలివిడతగా 20 లక్షల నిధులతో బౌద్ధ స్తూపం ఆకృతిని నిర్మాణం చేసి క్షేత్రం చుట్టూ కంచెను ఏర్పాటు చేశారన్నారు. కమ్యూనిటీ హాలును కూడా నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత అధికార మార్పిడి జరగడం వల్ల బౌద్ధ క్షేత్ర పనులు నిలిచిపోయాయన్నారు. నాటినుండి నేటి వరకు బౌద్ధ క్షేత్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటకంగా భట్టిప్రోలు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో తాత్సారం జరిగిందన్నారు. ఇప్పటికైనా బాపట్ల జిల్లాలో పురాతనమైనటువంటి బౌద్ధ క్షేత్రం ను అభివృద్ధి చేసి పర్యాటకంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా 12న సోమవారం బౌద్ధ క్షేత్రం వద్ద బుద్ధ జయంతి వేడుకలను దళిత ప్రజా సంఘాలు అంబేద్కర్ వాదులు బుద్ధిష్టులను మమేకం చేసి పెద్ద ఎత్తున జిల్లా యంత్రాంగం నిర్వహించాలని కోరారు. కలెక్టర్ తో మాట్లాడి బుద్ధ జయంతి వేడుకలు నిర్వహణపై ప్రకటన చేస్తామని రేపల్లె ఆర్డీవో ఎన్ రామలక్ష్మి ప్రజా సంఘాలకు తెలియజేశారు. డిప్యూటీ కలెక్టర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం నాగిరెడ్డి, డి ఎల్ పి ఓ కే జి ఏ శ్రీనివాసన్, మండల తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటరమణ తదితర అధికారులు తగిన నివేదికలు క్షేత్రం అభివృద్ధిపై సత్వరమే జిల్లా కలెక్టర్ కు అందించాలని ఆర్డీవో రామలక్ష్మి ప్రజాసంఘాల సమక్షంలో వారికి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా కిరణ్మయి చెన్నయ్య, కార్యదర్శి కోట శ్రీనివాసరావు, ఆదిఆంధ్ర నవ బుద్ధిష్ట్ సొసైటీ అధ్యక్షులు న్యాయవాది దోవా రమేష్ రాంజీ, సొసైటీ ఉపాధ్యక్షులు-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి నీలా జోజీబాబు, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బాపట్ల జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దారం సాంబశివరావు, అఖిలభారత దళిత గిరిజన సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు యన్నం సురేష్, జై భీమ్ రక్షణ సేన అధ్యక్షులు పేర్లి మోజస్, న్యాయవాది కొనకాల ప్రసాద్, బాపట్ల జిల్లా దళిత నాయకులు కొచ్చర్ల వినయ్ రాజు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు జడ రవీంద్రబాబు, తురిమెళ్ళ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో కారుతో బీభత్సం

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొత్తపేట, సంపత్ నగర్ కాలనీ మూడు రోడ్డుల సెంటర్లో మందుబాబులు ఆదివారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. పూటుగా మద్యం సేవించి కారులో ప్రయాణిస్తూ వాహనాన్ని అదుపు చేయలేక ఇళ్ళ పైకి దూసుకెళ్లారు. అక్కడే నివాసం ఉంటున్న ఓ న్యాయవాది ఇంటి ప్రహరీ గోడను కారు ఢీకొట్టి మరో ఇంటి గోడ మీదకు దూసుకెళ్లింది. కారు పాడవడంతో భయంతో కారు వదిలిపెట్టి పరారయ్యారు. కారు తెలంగాణ రాష్ట్రానికి చెందినదిగా ఉండి టిఎస్04ఇడి5336 నెంబర్ ప్లేట్ ఉంది. భయభ్రాంతులకు గురైన స్థానికులు రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు టూ టౌన్ సిఐ నాగ భూషణం అసలు ఈ కారు ఎవరిది? అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు ఎవరు? అసలు ఎం జరిగింది? అనే పలు అంశాల దిశగా విచా రణ చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.


**ADDANKI MUNICIPALITY**

**E-Procurement Tender Notice**

| S. No. | Tender Notice Nos | Name of the Work | Estimate Amount (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1. | 07/NIT/2025-26 to 46/NIT/2025-26 | Addanki Municipality - BPS & LRS and General Funds - CC Roads, Drains and De- Siltation of Drains | 323.00 |

Download Start Date & Time : 03/05/2025 7.00 PM
Download End Start Date & Time : 17/05/2025 7.00 PM
Receipts of Bids end Date & Time : 19/05/2025 3.00 PM
PQ Stage Opening Date & Time : 19/05/2025 3.30 PM
For further details visit "www.eprocurement.gov.in"
Contact Phone No. : 7331143660

Commissioner,
Addanki Municipality



## రథం నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన రథం పనులు పరిశీలించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు. గత ప్రభుత్వంలో నూతన రథం కోటి రూపాయలు వేచించి నూతన రథం నిర్మాణ పనులు ప్రారంభించారు కొలతలు తప్పుగా తీసుకొని కాంట్రాక్టర్ నిర్మాణం చేశారు అది గమనించిన బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ మరల సరిచేసి సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దివ్య రథోత్సవం ఈనెల 12న జరగనున్న నేపథ్యంలో నూతన రథం గోపురం పనులను దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా బగలాముఖి అమ్మవారి జయంతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో జయంతి మహోత్సవములు వైభవ వేదముగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అమ్మవారికి 108 కలశములతో వివిధ సుగంధ ద్రవ్యములతో మహిళలచే సామూహిక అభిషేక కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అమ్మవారికి నిజరూప బగలాముఖి అలం కారము జరుపబడి హారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వినియోగములు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన తెల్లబాటి శ్రీనివాసరావు కనకదుర్గ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వినియోగములు జరిగాయని ఆలయ కార్యని ర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## స్నేహహస్తం భోజనం వసతి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆర్టీసీ కండక్టర్ దళిత నాయకుడు చాట్లా ప్రసాద్ రావు వర్ధంతి సందర్భంగా వారి కుమారులు డార్విన్, హిమ వర్ధన్ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు వారి బంధువులకు, యాచకులకు, మతిస్థిమితం లేని వారికి సోమవారం అన్నదాన చేశారు. డార్విన్, హిమవర్ధన్ మాట్లాడుతూ తన తండ్రి ప్రసాదరావు వృత్తి పట్ల, సమాజం పట్ల అంకిత భావంతో ప్రతినిత్యం దళిత బహుజనులు పేద ప్రజలకోసం ఆలోచించే మంచి వ్యక్తిని, సమాజాన్ని, కుటుంబాన్ని సమపాళ్లలో చూసుకుంటూ మాకు ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని హుందాతనాన్ని నేర్పారన్నారు. స్నేహహస్తం అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రసాద్ రావు వర్ధంతి సందర్భంగా పేదలకు ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని ఇటువంటి సేకార్యక్రమాలకు ఎల్లప్పుడు మా స్నేహ హస్తం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శంకర్, దుర్గం బాప్టిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయం: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయమని, తొలకరి చినుకులు పడగానే ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో సోమవారం మధ్యాహ్నం రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అశోక్ రెడ్డి రైతులకు తీపి కబురు చెప్పారు. పెట్టుబడి సహాయం కింద తొలకరి చినుకులు పడగానే రూ.7 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తర్వాత రెండు విడతల్లో 7వేలు, 6 వేలు రైతులకు అందిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పంట నష్టం కూడా అందించిన దాఖలు లేవని అన్నారు.



అడపాదడపా కొంతమందికి ఇచ్చి వారి వ్యక్తిగత మీడియాలో ఆర్భాటంగా ప్రచారం చేశారని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించారు. 96 రకాల వ్యవసాయ పనిముట్లను గిద్దలూరు నియోజకవర్గంలో రైతులకు సబ్సిడీపై అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలని ప్రతి ఒక్కటి నిలబెట్టుకుంటుందని బడులు తెరిచిన వెంటనే తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థి తల్లికి 15 వేల రూపాయలు అందించే కార్యక్రమం కూడా ప్రభుత్వం చేపట్టబోతుందన్నారు. ఇది రైతుల పక్షపాతి ప్రభుత్వమని రైతులకు మేలు చేసే ప్రభుత్వమని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపారెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, గిద్దలూరు అగ్రికల్చర్ ఏడి బాలాజీ నాయక్, మండల ఏవోలు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రా రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, కేతం శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశా వలి, బోనేని వెంకటేశ్వర్లు, సొరెడ్డి మోహన్ రెడ్డి, మరియు పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: నడికుడి – కాళహస్తి మధ్య నిర్మాణంలో ఉన్న రైల్వే ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. కనిగిరి మండలం కలగట్ల వద్ద రైల్వే స్టేషన్ నిర్మాణం పనులను సోమవారం ఆయన పరిశీలించారు. రాబోయే ఆగష్టు నెలలో రైల్వే లైన్ ప్రారంభం కావాల్సిన దృష్ట్యా అన్ని పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. కనిగిరి నియోజకవర్గంలో యడవల్లి, గార్లపేట, కనిగిరిలో రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు స్టేషన్లు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని వివరించారు. ఓవర్ బ్రిడ్జి, కవర్ ఓవర్ ప్లాట్‌ఫారాలు, ప్యాసింజర్ వెయిటింగ్ హాల్స్ పనుల పురోగతిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. మహిళల కోసం ప్రత్యేక వెయిటింగ్ గదులు, ఏసీ ప్రయాణికుల కోసం వసతి గదులు, జనరల్ క్లాస్ ప్రయాణికులకు మరింత అనుకూలంగా ఉండే వసతులు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైల్వే లైన్ ప్రారంభం



వల్ల కనిగిరి నియోజకవర్గం ఆర్థికాభివృద్ధికి కీలక అడుగు వేయబడుతుందన్నారు. ప్రజలకు ప్రయాణ సౌకర్యం పెరగడమే కాదు, వాణిజ్య అభివృద్ధికీ ఇది దోహదపడుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ.రవి శంకర్, రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డీప్ బోరుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పట్టణంలోని 32వ వార్డులోని చర్చి వద్ద డీప్ బోర్‌కు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఈ ప్రాంత ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్నామని శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డీప్ బోరుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వార్డ్ లోని మహిళలు కొన్ని సమస్యలను శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకురాగా అప్పటికప్పుడు స్పందించి కొన్ని సమస్యలకు పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగు దేశం నాయకులు, వార్డ్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి: ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలంలోని తెలుగుదేశం పార్టీ గ్రామ నూతన కమిటీల ఎన్నిక సమావేశం సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డు లో షీలా స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల నుండి పై స్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు క్రింద స్థాయి నుండి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని చెప్పారు. గ్రామ కమిటీ ఎన్నికల్లో పదవులు రానివారు నిరాశ చెందవద్దన్నారు. ఇంకా చాలా పదవులు ఉన్నాయన్నారు. పదవులు రాని వారికి ఈనెల 18వ తేదిన పదవులు ఇస్తామని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ దిశా నిర్దేశం. చేశారు.




కార్యకర్తలంతా ఏకాభిప్రాయంతో నూతన కమిటిలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు. వారి సారథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాదు, సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య, శనగ నారాయణరెడ్డి, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేయండి



దర్శి, మేజర్‌న్యూస్: గ్రామాలలోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కోరారు. ముండ్లమూరు మండలంలోని సుంకర వారి పాలెం టిడిపి గ్రామ కమిటీ సోమవారం డాక్టర్ సాగర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతు గ్రామాలలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాన్నారు. నూతన టిడిపి గ్రామ కమిటీ డాక్టర్ సాగర్ అభినందించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, టిడిపి నాయకులు చాగంటి రాంబాబు, రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగింత

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దారవీడు మండలం గుండం చర్ల గ్రామానికి చెందిన గోరంట్ల శివరామ క్రిష్ణరెడ్డి తండ్రి రాజేశ్వరరావు రెడ్డితో కలిసి బాలుడు మార్కాపురం పట్టణానికి వచ్చారు. స్థానిక వినోద్ హాస్పటల్ వద్ద బాలుడు తప్పిపోయాడు. దీంతో బాలుడు తప్పిపోయాడని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానిక ఎస్సై సైదు బాబు ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి బాలుడిని పది నిమిషాల్లోనే కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో ఎస్సై సైదు బాబు, పోలీసులు సిబ్బందిని పట్టణ ప్రజలు అభినందించారు.




## వైకాపా ఇన్ఛార్జిలతో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ సమీక్ష

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ లతో పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వర రావు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రకాశం జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షు లు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ అన్నా రాంబాబు పాల్గొని జిల్లాలో వైసిపి బలోపేతంపై, కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గ పాలనపై చర్చించడం జరిగింది.



# ప్రజల ఫిర్యాదులకు సత్వర న్యాయం: ఎస్పీ



### జిల్లా పోలీసు 'మీ కోసం'కు 80 ఫిర్యాదులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వర చర్యలతో భాదితులకు న్యాయం అందిచుటయే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 80 ఫిర్యాదులు అందాయి. అర్జీలను ఎస్పీ పోలీస్ అధికారులు స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ప్రజా ఫిర్యాదులను త్వరిత గతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, కుంటుంబ సమస్యలు, చీటింగ్ ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళా పియస్ డిఎస్పీ రమణ కుమార్, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి: డీఎస్పీ







కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, కనిగిరి, హెచ్‌ఎమ్‌పాడు, పీసిపల్లి, వెలిగండ్ల ఎస్సైలు టి.శ్రీరామ్, కె.మాధవరావు, జి.కోటయ్య, జి.కృష్ణ పావని కనిగిరి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కలిసి సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుండి ఉదయం 7.30 గంటల వరకు కనిగిరి టౌన్ లోని బీసి కాలనీ, మంగళమాన్యం, దరువు బజార్, కాశిరెడ్డి కాలనీ తదితర ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. చెడు నడత, పాత నేర చరిత్ర కలిగిన వ్యక్తులు ఉండేటువంటి ఏరియాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న పలువురి గృహాలను సెర్చ్ చేసి అనంతరం పత్రాలు లేనటువంటి 30 ద్విచక్ర వాహనాలను,రెండు ఆటోలను స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు .ఈ సంధర్భంగా డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల, యువత యొక్క ప్రతిరోజు కార్యకలాపాలు, వారి నడవడికలు గమనిస్తూ ఉండాలన్నారు. వారు ఎక్కడకు వెళుతున్నారు, ఏమి చేస్తున్నారు అని తెలుసుకోవాల్సిన బాద్యత తల్లిదండ్రుల మీద ఉందన్నారు .గంజాయి యువతపై ఎక్కవ ప్రభావం చూపుతున్నదని గంజాయి గురించి ఎవరైనా సమాచారం అందిస్తే తక్షణమే అందుకు కారణమైన వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.



## ఫిజియోథెరపితో ఒత్తిళ్లు దూరం: ఎంపిడివో

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : ఫిజియోథెరపీతో ఒత్తిళ్లు దూరం అవుతాయని చీమకుర్తి ఇంచార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫిజియోథెరపీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఫిజియోథెరపీ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల్లో మానసిక ఆందోళన తగ్గించేందుకు ఫిజియోథెరపీ ఉపయోగపడుతుందన్నారు. సెల్‌ఫోన్లు వాడకం వల్ల వచ్చే రేడియేషన్లు తగ్గించుకోవడానికి పలు సూచనలు చేశారు. సెల్ ఫోన్లు మగవారైతే ఎడమ చేతి వైపు ప్యాంటు జేబులోను, మహిళలైతే హ్యాండ్ బ్యాగ్ లో ఉంచుకోవాలన్నారు. మైగ్రేన్, గ్యాస్టిక్ సమస్యలు, మెడ నొప్పులు వెన్ను నొప్పి మోకాళ్ళ నొప్పుల నివారణకు గురించి, ప్రతి ఒక్కరూ వ్యాయామలు చేస్తే ఆయా రోగాలను దరిచేరకుండా చేసుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో రాఘవ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల్ పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దటీజ్.. పొదిలి సిఐ వెంకటేశ్వర్లు

**ముగ్గురు దొంగలను పట్టుకోవడంలో కీలకపాత్ర**

**ప్రశంసాపత్రం అందించిన జిల్లా ఎస్పీ దామోదర్**



పొదిలి, మేజర్‌న్యూస్: నేర నియంత్రణలో అందరికీ సాధారణ వ్యక్తిగా కనిపించినప్పటికీ, ఆయన చూపే శ్రద్ధ ప్రత్యేకమైనది.. అందులో భాగంగానే ఇటీవల జరిగిన దొంగతనాల్లో ముగ్గురు దొంగలను పట్టుకునే క్రమంలో పొదిలి సిఐ టి.వెంకటేశ్వర్లు కీలకపాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సిఐ టి.వెంకటేశ్వర్లుకు ప్రశంసాపత్రంతో పాటు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికసోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2004-2005 విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. 20 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను, పాఠశాల చైర్మన్‌ను విద్యార్థులు దుశ్శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు, పాఠశాల చైర్మన్ వెన్న.రాజారాంరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగించాలి

**కోవిలంపాడు గ్రామస్థులు స్పందనలో కలెక్టరుకు వినతి**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగించాలని సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు స్పందన కార్యక్రమంలో కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి అధ్వర్యంలో పియంసి చైర్మన్, గ్రామస్థులు జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా, డిఇఓ కిరణ్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారు 116మంది విద్యార్థులు ఉన్నట్లు అందులో 6,7,8 తరగతులకు సంభందించి సుమారు 54మందికిపైగా విద్యార్థులు ఉన్నట్లు కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాల పరిధిలో మిట్టపాలెం, కోవిలంపాడు గ్రామాల విద్యార్థులు పాఠశాలలో ఉన్నారని ప్రాథమికోన్నత పాఠశాల తొలగించిన పక్షంలో విద్యార్థులు దూరంగా ఉన్న శీలంవారిపల్లె, సిఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు వెళ్లలేరని అంతేకాకుండా జాతీయరహదారిపై వెళ్లాలంటే తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారని కొందరు విద్యార్థులు బడిమానేస్తారని విద్యార్థుల భవిష్యత్, గ్రామస్థుల వినతిని పరిశీలించి కోవిలంపాడు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగింపుకు చర్యలు తీసుకుని విద్యార్థులకు ఉన్నతవిద్యను అందించాలని జిల్లా కలెక్టర్, డిఇఓలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పియంసి కమిటీ ప్రతినిధులు, పలువురు నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## క్రీడలు స్నేహభావం పెంపొందించేందుకు దోహదం: ఎస్ఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: క్రీడలు స్నేహభావం పెంపొందించుటకు దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములు ను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని ఎస్ఐ కమలాకర్ కోరారు. ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముండ్లమూరు యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను స్థానిక ఎస్సై కె.కమలాకర్ రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. పోటీల ప్రారంభ సందర్భంగా టిడిపి నాయకులు బేతపూడి రామారావు బౌలింగ్ చేయగా ఎస్సై బ్యాటింగ్ చేసి 6 కొట్టారు. జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 36జట్లు పోటీలలో పాల్గొన్నాను న్నాయని తెలిపారు. మొదటిరోజు గంగవరం వర్సెస్ శంకరాపురం జట్లు తలపడ్డాయి. శంకరాపురం జట్టు మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి 129 పరుగులు చేశారు. 130 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన గంగవరం జట్టు 8 వికెట్ల నష్టానికి 20 వార్లలో 130 పరుగులు సాధించి విజయం పొందారు. ఈ పోటీలలో హెచ్ఎం మాధవి లత, టిడిపి నాయకులు బేతపూడి రామారావు, రావూరి దుర్గాప్రసాద్, బేతపూడి రాధాకృష్ణ, కావూరి రామయ్య, ఆనం నాగేశ్వరరావు, కుమిత పేరారెడ్డి, తాతపూడి పెద్ద రోశయ్య, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మృతుల వివరాలు సీఎం దృష్టికి తీసుకువెళ్లిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షం, పిడుగుపాటుతో బాపట్ల జిల్లాలో ఇద్దరు మృతి చెందారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అకాల వర్షం తెచ్చిన నష్టంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మరో రెండు రోజులు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం చెప్పారు. అధికారుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఏర్పడే విపత్తుల సమయాన్ని పరిగణనలోకి తీసుకుని అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రాణ నష్టాన్ని పూర్తిగా అరికట్టడానికే ప్రవేశపెట్టిన వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికార యంత్రాంగం మానవతా దృక్పథంతో పనిచేయాలన్నారు. అనేక ప్రాంతాలలో విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమం సమర్ధంగా చేపట్టారని ప్రశంసించారు. అకాల వర్షం ధాటికి జిల్లాలో ఆరు పశువులు మృతి చెందాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సీఎంకు వివరించారు. కేవలం మూడు మండలాల్లో మాత్రమే 77 ఎం.ఎం. వర్షపాతం నమోయ్యిందని, మిగిలిన ప్రాంతాలలో వర్షం పడలేదన్నారు. వ్యవసాయ పంటలన్నిటికీ కోతలు పూర్తయ్యాయన్నారు. ఇప్పటివరకు ఉద్యాన పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. వాతావరణ శాఖ నుంచి హెచ్చరిక రాగానే దిగువ స్థాయికి ఆ సమాచారాన్ని చేరవేశామన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన చేయాలని తహసిల్దార్ లను ఆదేశించామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై రామకృష్ణ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ క్యాడెట్లు ఆధ్వర్యంలో బీట్ ది హీట్




నగరం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నగరంలో శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు బీట్ ది హీట్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ నేతృత్వం నిర్వహించిన బీట్ ది హీట్ కార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాడెట్లు ప్రయాణీకులకు కూలింగ్ వాటర్, క్యాప్స్ అందజేశారు. దూర ప్రాంతాలకు వెళ్ళే ద్విచక్రవాహనాదారులు అధిక ఉష్ణోగ్రతల నుంచి కాపాడుకునే చిట్కాలను వివరిస్తూ హెల్మెట్లు ధరించాలంటూ ప్ల కార్డుల ద్వారా తెలియజేశారు. అనంతరం కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి ఎన్‌సీసీ క్యాడెట్లను అభినందించారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా పుల్లలచెరువు మండల పరిధిలోని పలు గ్రామ కమిటీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని షీలా మెమోరియల్ స్కూల్ లో నందు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల, గ్రామ కమిటీ ఎన్నిక జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు, మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, పుల్లల చెరువు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు అందరి అభిప్రాయంతో పుల్లలచెరువు గ్రామ పార్టీ అధ్యక్షునిగా మేడికొండ అనిల్ కుమార్ నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య పార్టీ నాయకులు శనగ నారాయణ రెడ్డి, కాకర్ల కోటయ్య, బోగోలు వెంకట సుబ్బారెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసన చేపట్టిన ముస్లింలు




చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పేరాల మసీదు సెంటర్లో దళిత బహుజన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు షేక్ జిలాని ఆధ్వర్యంలో ఉగ్ర దాడిని ఖండిస్తూ ముస్లిం సోదరులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిలానీ మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంలో విహారాయాత్రకు వచ్చిన యాత్రీకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం దుర్మార్గమన్నారు. ఇటువంటి దాడులు సరైనవి కావని ప్రపంచ దేశాలు ఇటువంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అహ్మద్, బుడే, షరీఫ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## నేడు అధికారులతో మంత్రి స్వామి సమీక్ష సమావేశం

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఈ నెల 6వ తేది మంగళవారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని 6 మండలాల ఎంపిడిఓలు, ఇఓపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులతో పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, సీసీ రోడ్లు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు.

## వాసవి అమ్మవారి దేవస్థానంలో చండీ హెూమం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీవాసవి అమ్మవారి జయంతి మహెూత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడు తూ మూడు రోజులు జరిగే ఈ ఉత్సవాలలో తొలిరోజు శ్రీ రుద్రచండీ హెూమం నిర్వహించారన్నారు. శ్రీరుద్ర చండీ హెూమ పూజలో 11 హెూమ గుండాల వద్ద 33 మంది దంపతులు పాల్గొన్నార నితెలిపారు. పూజలను ధూళిపూడి కి చెందిన జానపాటి లీలా వేణుగోపాల శర్మ బృందంచే నిర్వహించబడిందని పేర్కొన్నారు. తొలుత అమ్మవారి చెట్టు వద్ద నుండి హెూమం లో పాల్గొనే దంపతులు, మహిళా భక్తులు అమ్మవారి చెట్టు వద్ద పూజలు నిర్వహించి మేళ తాళాలతో ఊరేగింపుగా దేవాలయంకు విచ్చేశారు. అనంతరం విగ్నేశ్వర పూజ, పుణ్యాహ వచన, పంచగవ్య ప్రాసన, కుండ సంస్కారం, చండీ పరదేవతా హెూమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. శ్రీరుద్ర చండీ హెూమంను(ఆడిటర్ లేటు నరసింహారావు సతీమణి) మానేపల్లి లక్ష్మి సరోజిని అమ్మవారి కి దాన పత్రం వ్రా సిన దేవస్థాన ప్రక్క స్థలములో నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, మరియు కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## 'మనమిత్ర' యాప్ వినియోగంలో అగ్రభాగాన విద్యుత్తుశాఖ



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన మిత్ర యాప్ ను వినియోగించడం టలో విద్యుత్తు శాఖ ద్వారా మెరుగైన సేవలు అందిస్తు న్నామని అద్దంకి విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు అన్నారు. శింగరకొండ రోడ్డు లోని విద్యుత్తు కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం. 275 రకాల సేవల్ని మనమిత్ర యాప్ ద్వారా ప్రజలకు చేరువ చేసిందన్నారు. దీని వలన సేవలు మరింత సులభంగా, వేగంగా చేరువ అయ్యే వీలుంటుందన్నారు. దీనికి అనుగుణంగా విద్యుత్తు శాఖ అధికారులు వివిధ రకాల సేవలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించడంలో మరో అడుగు ముందుకు వేశారు. అదనపు లోడు, విద్యుత్తు బిల్లుల చెల్లింపుల వివరాలు, కొత్త సర్వీసులు స్టేటస్, నియంత్రిక వివరాలు వంటివి ఇందులో పొం దు పరిచారు. స్మార్టు ఫోన్ కలిగిన వారంతా '95523 00009 నంబరుకు వాట్సాప్‌లో 'హాయ్' అంటూ సందేశం ఇవ్వ గానే చరవాణిలో యాప్ డౌన్లోడ్‌అవు తుంది. ఎలాంటి సేవలు పొందాలన్నా యాప్లో నిక్షిప్తం అయి వుంటాయన్నారు. విద్యుత్తు శాఖ సేవలన్నీ వేగంగా పరిష్కరిస్తూ దరఖాస్తుదారుల సమాచారం విద్యుత్తు కార్యాలయం నుంచి వినియోగదారులకు అందిస్తున్నామన్నారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో ప్రభుత్వ ఖర్చుతో చేసిన సేవలు -10, కొత్త అదనపు సర్వీసులు-08, డిపాజిట్ లు-3 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల లైన్లకు సంబంధించినవి 17 దరఖాస్తులు పరిష్కరించినట్లు విద్యుత్తు ఈఈ వెల్లడించారు.

## పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు అర్జీ ఇచ్చిన కోన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి కర్లపాలెం వైఎస్ఆర్సిపి నాయకులతో కలెక్టర్ కు రెండు అంశాలను అర్జీ ద్వారా అందించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలంలో ఏప్రిల్ 6న జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు తీసుకున్న నిర్ణయాలు, ఆమోదించిన తీర్మానాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అధికారులకు శాసనసభ్యుడికి సమన్వయ లోపం ఉందని నిర్ణయాలు అమలు జరుపటంలో అవసరానికి మించి జాప్యం జరుగుతుందని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు పనులు సమన్యాయం లోపం లేకుండా త్వరగతిన పనులు పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో కర్లపాలెం ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని ద్విచక్రవాహనదారుడి మృతి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్కార్పియో ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన కర్లపాలెం మండలం యాజలి సెంటర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఎస్ ఐ రవీంద్ర కథనం ప్రకారం పిట్టలవానిపాలెం మండలం అలకాపురంకు చెందిన కుసంపూడి కృష్ణంరాజు (59 ) ద్విచక్ర వాహనంపై కర్లపాలెం వైపు వస్తున్నారు. కర్లపాలెం వైపు నుంచి ఛందోలు వెళ్తున్న స్కార్పియో యాజలి సెంటర్ జాతీయ రహదారి వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనంను ఢీకొనంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు కృష్ణంరాజు అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్ ఐ రవీంద్ర సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహంను పరిశీలించి బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్కార్పియో వాహనంను స్టేషన్ కు తరలించారు.

## పేద కుటుంబానికి బియ్యం సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం జామ్ జామ్ హెూటల్ పక్కన కాళ్లు చేతులు పడిపోయిన ఒక కుర్రవాడికి 10 కేజీలు బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు శివాజీ రాజు అందజేశారు. మా వంతు సహాయం ంగా బియ్యము నిత్యవసరకులు దుప్పట్లు ఆరోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క రమేష్ మంతన అంజి రాజు మంతెనసతీష్ కుమార్,కె వీరాంజనేయులు,కృష్ణ కాంతు,వేగేశాన నాగసాయివర్మ తదితరులు పాల్గొన్నారు.

## 8న బ్రహ్మం గారికి జాలాభిషేకం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో శ్రీ పోతులూరి వీర బ్రాహ్మహేంద్ర స్వామికి గ్రామస్తులు జాలాభిషేకం నిర్వహించారు. నాభి శిల, గ్రామ దేవత పోలేరమ్మ తల్లి, పోతురాజు స్వామికి సోమవారం జాలాభిషేకం నిర్వహించారు. ఈ నెల 8న బ్రహ్మం గారి ఆరాధన సందర్భంగా జాలాభిషేకం నిర్వహించారు. రాత్రికి బ్రహ్మం గారి జండాను గ్రామ పుర విధుల్లో ఊరిగింపు నిర్వహించారు. మంగళవారం పోలేరమ్మ తల్లికి న్యేవేద్యం చెల్లించనున్నట్లు తెలిపారు. బుధవారం బ్రహ్మం గారి ఆరాధన నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు.







# షిరిడి 'బాబా పాదుకుల'ను దర్శించుకున్న భక్తజనసంద్రం

**సాయి నామ సంకీర్తనలతో మారుమోగిన బాబా సత్సంగ కేంద్రం**

**పాదుకులను దర్శించుకుంటే సాయిబాబాను దర్శించుకున్నట్లే**

**మహల్సాపతి (4వ తరం) మునిమనవడు శ్రీకాంత్ మహల్సపతి**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: "సాయిబాబా పాదాల"ను దర్శించుకుంటే షిరిడీలోని సాయి బాబాను దర్శించుకున్నట్లేనని మహల్సాపతి (4వ తరం)ముని మనవడు శ్రీకాంత్ మహల్సపతి తెలిపారు. పట్టణంలోని ఎం.ఎస్. ఆర్.జూనియర్ కాలేజ్ వద్ద ఉన్న సాయిబాబా సత్సంగం కేంద్రలో షిరిడి నుంచి వచ్చిన సాయిబాబా పాదుకులను "భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. తొలుత సాయిబాబా పాదుకులను ఎం. ఎస్. ఆర్.కాలేజ్ ప్రిన్సిపాల్ వివి శివారెడ్డి, రాధిక దంపతులు, బాబా భక్తులు భారీగా హాజరై భక్తిశ్రద్ధలతో పూలు చల్లుకుంటూ, హారతులతో సాయిబాబా సత్సంగ కేంద్రంలో భక్తుల దర్శనార్థం "సాయిబాబా పాదుకుల"ను ఉంచారు. బాబా పాదుకులను దర్శించుకున్న భక్తులు, సాయినామ సంకీర్తనలు, హారతులతో సత్సంగం మారుమ్రోగింది. దీంతో భక్త జనసంద్రంగా మారింది.

ఈ సందర్భంగా షిరిడి నుంచి వచ్చిన మహాల్సాపతి (4వ తరం) ముని మనవడు శ్రీకాంత్ మహల్సపతి మాట్లాడుతూ సాయిబాబా ధరించిన పాదుకలు తన ముత్తాత మహల్సాపతికి ఇవ్వడం జరిగిందని అన్నారు. సాయిబాబా పాదుకులను షిరిడి నుండి మే 3వ తేదీ బయలుదేరి విజయ వాడ, ఒంగోలు, పొదిలి నుండి సోమవారం చీమకుర్తికి రావడం జరిగింది అన్నారు. ఒంగోలు, పేర్నమిట్ట, పెళ్లూరు నుండి "బాబా పాదుకుల"ను ఆళ్లగడ్డ ప్రాంతానికి తీసుకెళ్లడం జరుగుతుంద న్నారు. షిరిడి వెళ్లి సాయిబాబాని దర్శించుకోలేని బాబా భక్తుల "బాబా పాదుకల"ను తీసుకురావడం జరిగిందన్నారు. చీమకుర్తిలో "సాయిబాబా పాదుకుల"ను దర్శించుకు నేందుకు భక్తులు పోటెత్తారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**రాయల్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు ఎం సుధారాణి**



పొదిలి, మేజర్ న్యూస్: ఆదివారం స్థానిక ఆలూరి కంటి వైద్యశాల వద్ద ఒంగోలుకు చెందిన రాయల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య వైద్య శిబిర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఒంగోలు రాయల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం మరియు పొదిలి ఆలూరి కంటి వైద్యశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించిన వారికి సోమవారం ఒంగోలు రాయల్ సూపర్ స్పెషాలిటీ యాజమాన్యం కంటి ఆపరేషన్లు చేసి తిరిగి ప్రత్యేక వాహనాల్లో వారి ఇళ్లకు పంపించారు. సమాజ సేవలో భాగంగా కార్పొరేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను కంటి సమస్యలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని రాయల్ సూపర్ స్పెషాలిటీ కంటి వైద్య నిపుణులు నాగ సుధామణి, పొదిలి ఆలూరి కంటి వైద్యశాల వైద్యాధికారి పి. ఖాజావలిలు కోరారు.

## డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: పెద్దదోర్నాలలో డప్పు కళాకారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా ఇండియా వైస్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు నల్లూరి నాగయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. నల్లూరి నాగయ్య మాట్లాడుతూ చర్మకారులకు డప్పు కళాకారులకు గౌరవ వేతనం కింద రెండు లక్షల రూపాయలు అందజేయాలి చదువుకున్న పిల్లలకు ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలని చర్మకారులడప్పు కళాకారుల పింఛన్లు ఆన్లైన్లో పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరుతున్నామని అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నిశనం పాపయ్య, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కటికల యాదయ్య, ప్రకాశం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, పెద్దదోర్నాల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బందూరి శ్యామ్, పెద్ద దోర్నాల మండలం అధ్యక్షులు పందిటి కిషోర్ బాబు, వైస్ ప్రెసిడెంట్ గోదా కిరణ్ కుమార్, కార్యదర్శి కటికల వెంకటయ్య, రాజు, బల్చుపాటి గాలయ్య, బెజవాడ లోకయ్య, డప్పు కళాకారులు, చర్మకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజ్‌కుమార్‌ను అభినందించిన ఎస్పీ దామోదర్





కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో అంకితభావం తో పని చేస్తూ భారీ దొంగతనా లలో ముగ్గురు దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఎస్సై రాజ్ కుమార్ ను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శభాష్ అంటూ పొగిడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యా లయంలో ఎస్సై రాజ్‌కుమార్‌కు ప్రశంసాపత్రం అందించే ప్రత్యేకంగా అభినందించారు. పలు దొంగతనాలు కేసుల్లో దొంగలను పట్టుకొని కేసులను సేదించిన ఎస్సై రాజ్‌కుమార్‌ను మండల ప్రజలు అభినందించారు.

## భూసార పరీక్షలతో భూమి సంరక్షణ చర్యలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు తమభూములకు సంభం దించి భూసార పరీక్షలు చేయించుకుంటే ఫలితాలు ఆధారంగా భూములను సంరక్షణ చర్యలు తీసుకుని భూమిని సారవంతంగా తయారుచేసి అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని చింతపూడు రైతుసేవా2 కేంద్రం పరిధిలో భూముల మట్టినమూనాలు సేకరించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది యం.రవిరాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.





## పేదలకు దుప్పట్లు పంపిణీ

చీమకుర్తి, మేజర్ న్యూస్: పట్టణంలో ఏ.ఎం.సి మాజీ చైర్మన్ డాక్టర్. మారం వెంకారెడ్డి తల్లి స్వర్గీయ మారం చిన్నమ్మ 6వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత మారం చిన్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్, యువ పారిశ్రామికవేత్త గోపిరెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదగా వెయ్యి మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల వర్ధంతి రోజున మారం వెంకా రెడ్డి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.. ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్.మారం వెంకారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల వర్ధంతి రోజు పురస్కరించుకుని పేదలకు సేవ చేయడం ఎంతో సంతృప్తి కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మారం సుబ్బారెడ్డి, గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి, పోకూరి రామకృష్ణారెడ్డి, అంబటి వీరారెడ్డి, కౌన్సిలర్ గంగయ్య, ఆలపాటి నరసింహారావు, సిహెచ్ అశోక్, పి.శ్రీనివాసరావు, కోట రాములు, అంజిరెడ్డి దశరథరామిరెడ్డి,పి.బాలయ్య ఎన్. అశోక్ రెడ్డి, కె.రామకృష్ణ, ఇస్తర్ల శంకర్, ఎలమంద బాబు, మారం వెంకారెడ్డి యూత్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవుల పరిధి పెంపు

**– టిఎన్‌యూఎస్ హర్షం –**





పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 180 రోజుల ప్రసూతి సెలవుల వినియోగాన్ని పెంచుతూ గతంలో ఇద్దరు పిల్లలకు మాత్రమే పరిమితమై ఉన్న అవకాశాన్ని ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ మంది ఉన్నా అర్హత ఇస్తూ జీవో 21 విడుదల చేయడం పట్ల తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మార్కాపురం, కనిగిరి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రెహమాన్, మండ్ల శ్రీనివాసులు ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చుతూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అంశం భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా పెంపుదలకు దోహదపడటమే కాక భారతదేశంలో మన రాష్టాన్ని మానవ వనరుల రాష్ట్రంగా మార్చే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుని తెలుపుతున్నదన్నారు.

## విశేషాలంకరణలో శ్రీకామాక్షి చంద్రమౌళీశ్వరస్వామి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీకామాక్షి సమేత చంద్ర మౌళీశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారిని అమ్మవారిని విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు శ్రీకృష్ణశర్మ స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు చేసి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అనంతరం శ్రీకామాక్షి అమ్మవారికి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైశాఖమాసం సోమవారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీకా మాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కూకట్లపల్లిలో గ్రామంలో విద్యుత్ ఘాతంతో వ్యవ సాయ కూలీ మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గ్రామా నికి చెందిన సురభి నాగేశ్వరరావు (36) పొలంలో కూలీ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో అడ్డంగా పడి ఉన్న కరెంటు తీగలు తగిలి అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## కష్టజీవులకు అండగా ఎర్రజెండా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కష్టజీవులకు ఎల్లవేళలా అండగా ఉండేది ఎర్ర జెండా నేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్ట గ్రామంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గసభ్యులు ఆర్ వెంకట్రావు, సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళీలు మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు నల్లూరి మురళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సిపిఐది కీలక పాత్ర అన్నారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక సరళాదేవి నగర్ నుండి మహిళల కోలాటం, డీజేలతో నిర్వహించిన ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. ఏపీ ప్రజానాట్యమండలి కళా కారుల అభ్యుదయ గీతాలు నేటి దేశ రాష్ట్ర పరిస్థితులను కళ్లకు కట్టినట్టుగా చూపాయి. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ, సిపిఐ ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ముఠాకార్మిక సంఘం అధ్యక్షులు సుభాన్ నాయుడు, సిపిఐ సంతనూతలపాడు మండల కార్యదర్శి ముత్తని అంజయ్య, పైడి రమేష్, కైలా అజయ్, ఇస్తర్ల నరసింహ, పెరికల శేషయ్య, మధు పాల్గొన్నారు. కార్యక్రమంలో శాంతి నగర్, సరళదేవినగర్, పేర్నమిట్ట ప్రజలు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అర్జీదారులను ఇబ్బందులు పెట్టద్దు



### గడువులోగా సమస్యలకు పరిష్కారం చూపాలి

### 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను హెచ్చరించారు. వారి సమస్యలను సత్వరమే పరి ష్కరించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్. గోపాల కృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిం చారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరు ఆదేశించారు. 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాల యం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్ధ వంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, పార్ధసారధి, వరకుమార్, విజయజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్లు, దొంగల ముఠా అరెస్ట్

### రూ.85లక్షల చోరీ సొత్తు స్వాధీనం – మీడియాతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెల్లడి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : పగటి పూట ఇళ్ళల్లో దొంగతనాలకు పాల్పడిన పేరు మోసిన ఎర్రచందనం స్మగ్లర్లు, దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియ జేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. చీంపర్తి ఫక్రుద్దీన్ (35) వైఎస్ఆర్ కడప జిల్లా వాసి, చింపర్తి స ఇంపతిమహబూబ్ పీరా (25) వైఎస్ఆర్ కడప జిల్లావాసి. గాండ్లు లతీఫ్ భాషా (24) వైఎస్ఆర్ కడప జిల్లావాసిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులోని ఎస్‌వికెపి కాలేజీ ముందు గల బస్ షెల్టర్ వద్ద పట్టుకున్నట్లు తెలియజేశారు. వారి వద్ద నుండి సుమారు రూ 85 లక్షల చొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. రూ 81 లక్షల బంగారు ఆభరణాలు, రూ3.800లక్షల కేజీల వెండి వస్తువులు, 6.190 కేజీల గంజాయి, తెలుపురంగు కారును స్వాధీనం చేసుకున్నారు. నేరం చేసిన విధానాన్ని పరిశీలిస్తే గత నెల 14వ తేదీన పొదిలి టౌన్ ఆని బీరం నాసర్ రెడ్డి ఇంటిలో గుర్తు తెలియని దొంగలు సుమారు 27 సవర్ల బంగారం, సుమారు 2కేజీల వెండి ఆభరణాలను దొంగలిం చారు. అప్రమత్తమైన పొదిలి సిఐ సిబ్బందిని వివిధ టీంలుగా ఏర్పాటు చేసి, మొదటగా పొదిలి టౌన్‌లో ఏర్పాటు చేయబడిన సిసి కెమెరాల ద్వారా ముద్దాయిలు ఏ మార్గం వైపు వెళ్ళినది, ముద్దాయిలు నేరం చేయుటకు ఒక తెల్లటి మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ కార్ అనుమానితంగా గుర్తించారు. ముద్దా యిలు మైదుకూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల వారు అయి ఉండొచ్చని నిర్ధాంచుకున్నారు. 17.04. 2025న మధ్యాహ్నం కావలి ప్రాంతంలో దొంగ తనం చేసి పారిపోతున్నట్లు సమాచారం తెలుసు కుని సదరువాహనాన్ని గుర్తించి సదరు కార్‌ను వెంబడిస్తుండగా పై ముద్దాయిలు పోలీస్ వారిని చంపి తప్పించుకోవాలని ఉద్దేశ్యంతో వారి కారుతో ముద్దాయిలు పోలీసు వారి జీపును ఢీకొట్టి చోరి సొత్తుతో పారిపోయారు. పొదిలి గ్రామంలో దర్శి రోడ్లోగల ఎస్‌వికెపి కాలేజీ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా ముద్దాయిల కారును గుర్తించారు. సిఐ తన సిబ్బంది ద్వారా ఆపడానికి ప్రయత్నించగా చవారు ఆపకుండా పారిపోయేక్రమంలో చెట్టును ఢీకొట్టుకొని ఉండగా సిఐ కారులోని ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.

**ఎస్పీ అభినందనలు.....**

ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన దర్శి డిఎస్పీ బి. లక్ష్మినారాయణ, కడప జిల్లా మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్, పొదిలి సిఐ టి. వెంకటేశ్వర్లు, మైదుకూరు రూరల్ శివశంకర్, పొదిలి ఎస్‌ఐ వి. వేమన, కొనకనమిట్ల ఎస్‌ఐ టి. రాజ్ కుమార్‌ను, ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై అరుణరెడ్డి, పొదిలి, కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది మురళీ కృష్ణ, షకీర్, కోటేశ్వరరావు, గురు ప్రసన్న, ఎం.అంకయ్యలను ఎస్పీ అభినందలు తెలియజేశారు. ప్రశంస పత్రాలు, రివార్డ్సను ప్రకటించారు.

## పందిళ్ళపల్లి విద్యార్థిని సజ్జా దివ్యశ్రీకి ప్రశంసల వెల్లువ



వేటపాలెం, మేజర్‌న్యూస్: 10వ తరగతి ఫలితాలలో 596 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో ఎవరికీ సాధ్యం కానటువంటి రికార్డు సృష్టించి, రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని , జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందిన విషయం విద్యుతమే.ఒక సాధారణ నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన సజ్జా దివ్యశ్రీని ఇప్పటివరకు జిల్లా కలెక్టర్, డిఇఓ, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వేటపాలెం మండలశాఖ, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనుబ్రహ్మ సంక్షేమ సంఘం, చీరాలలోని రామకృష్ణ సేవా సమితి అనేక సంస్థలచే సన్మానాలు, నగదు ప్రోత్సాహకాలు, బహుమతులు, మెమెం టోలు, వారి ద్వారా అభినందనలు పొందినట్లు పాఠశాల యాజమాన్యం తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని దివ్యశ్రీకి ఆశీర్వదించారు. పందిళ్ళపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థులు గౌరాబత్తుని బుల్లయ్య కుమారులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులైన శివనాగ కిషోర్, శివ నాగ సాయి సోమవారం రూ.3వేల నగదు ప్రోత్సాహం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, బండ్ల శ్రీను పాల్గొని దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## హెడ్ కానిస్టేబుల్స్ షాకీర్, కోటిలకు ఎస్పీ అభినందనలు

పొదిలి, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన భారీ దొంగతనాలలో ముగ్గురు దొంగలను పట్టుకొనేందుకు హెడ్ కాని స్టేబుల్ సయ్యద్ మహమ్మద్ షాకీర్, కాని స్టేబుల్ కోటిలు కీలక పాత్ర పోషించారు. విధి నిర్వహణలో వీరు చూపిన కృషిని అభినందిస్తూ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీఆర్ దామోదర్ ప్రశంస పత్రాన్ని అందించి ప్రత్యేకంగా అభినందించారు.ముగ్గురు దొంగలను పట్టు కోవడంలో కీలక పాత్ర పోషించిన హెడ్‌కానిస్టేబుల్ మహమ్మద్ షాకీర్, కానిస్టేబుల్ కోటిలను మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.






# బౌద్ధ స్తూపం అభివృద్ధికై సత్వర నివేదికలు అందజేయండి: ఆర్డీవో

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న 12 వ తేదీన బుద్ధ జయంతి వేడుకలను అధికా రికంగా బౌద్ధ స్తూపం వద్దనిర్వహించాలని అధికారులను కోరిన దళిత బుద్ధిష్ట సం ఘాలు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ భారతదేశం లోని అతి పురాత నమైన విశిష్టమైన ప్రాధాన్యతను సంతరిం చుకున్నటు వంటి భట్టిప్రోలు బౌద్ధ స్తూపమును అభివృద్ధి చేయాలని,బౌద్ధ క్షేత్రం ప్రాంగణంలో నిలిచిపోయినటువంటి పనులను పూర్తి చేసి విదేశాల నుంచి విచ్చేయుచున్న బౌద్ధ భిక్షవులు నివసించేందుకు నిర్మాణం ప్రారంభిం చి అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాలును పూర్తి చేసి, దానిపైన 50 అడుగుల బుద్ధ విగ్రహాన్ని నిర్మించాలని, ఆ ప్రాంతం లో ఉన్న చెరువును అభివృద్ధి చేసి బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భట్టిప్రోలు ప్రాంతం పర్యాట కంగా అభివృద్ధి చెందుతుందని గత సోమవారం స్పందనలో బాపట్ల జిల్లా కలెక్టర్ జి వెంకట మురళిని జై భీమ్ రావ్ భారత పార్టీ నాయకులు మరియు బుద్ధిష్ట సంఘాలు కోరిన విషయం విధితమేనని వారు తెలిపారు. జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకులు బౌద్ధ సంఘాల వినతి పై స్పందించిన జిల్లా కలెక్టర్ మే 12న బౌద్ధ క్షేత్ర ప్రాంతంలో



బుద్ధ జయంతి నిర్వహించడానికి మరియు బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పైన రేపల్లె ఆర్డిఓ జిల్లా పంచాయతీ అధికారి జిల్లా టూరిజం ఆఫీసర్ పంచాయతీరాజ్ అధికారులు స్వయంగా పరిశీలించి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పైన నివేదికలు అందిం చాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం అధికా రులు బౌద్ధ క్షేత్రంలో పర్యటి ంచి దళిత ప్రజా సంఘాలు బుద్ధిష్ట సంఘాల నాయకులతో చర్చిం చారు. ఈ సందర్భంగా ప్రజాసం ఘాల నాయకులు 2016లో నాటి శాసనసభ్యులుగా ఉన్న,ప్రస్తుత వేమూ రు శాసనస భ్యులు నక్కా ఆనంద బాబు భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం అభివృ ద్ధికి 80 లక్షల నిధు లతో పర్యాటక ంగా మార్చడానికి ప్రణాళిక ను తయా రు చేయించి తొలివి డతగా 20 లక్షల నిధులతో బౌద్ధ స్తూపం ఆకృతిని నిర్మాణం చేసి క్షేత్రం చుట్టూ కంచెను ఏర్పాటు చేశార న్నారు. కమ్యూనిటీ హాలును కూడా నిర్మాణ పనులు ప్రారంభించి నప్ప టికీ, ఆ తర్వాత అధికార మార్పి డి జరగడం వల్ల బౌద్ధ క్షేత్ర పనులు నిలిచిపోయా యన్నారు. నాటినుండి నేటి వరకు బౌద్ధ క్షేత్రాన్ని పూర్తిస్థా యిలో అభివృద్ధి చేసి పర్యాటకంగా భట్టిప్రో లు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో తాత్సారం జరిగిం దన్నా రు. ఇప్ప టికైనా బాపట్ల జిల్లాలో పురాతనమైన టువంటి బౌద్ధ క్షేత్రం ను అభివృద్ధి చేసి పర్యాట కంగా ప్రజలకు అందు బాటు లోకి తీసుకు రావాలని కోరారు. ముఖ్యంగా 12న సోమవారం బౌద్ధ క్షేత్రం వద్ద బుద్ధ జయంతి వేడుకలను దళిత ప్రజా సంఘాలు అంబేద్కర్ వాదులు బుద్ధి ష్టులను మమేకం చేసి పెద్ద ఎత్తున జిల్లా యంత్రాంగం నిర్వహిం చాలని కోరారు. కలెక్టర్ తో మాట్లాడి బుద్ధ జయ ంతి వేడుకలు నిర్వహ ణపై ప్రకటన చేస్తామని రేపల్లె ఆర్డీవో ఎన్ రామలక్ష్మి ప్రజా సంఘా లకు తెలియజేశారు. డిప్యూటీ కలెక్టర్,జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం నాగిరెడ్డి, డి ఎల్ పి ఓ కే జి ఏ శ్రీనివాసన్,మండల తహసి ల్దార్ ఎం శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకట రమణ తది తర అధికారులు తగిన నివేదికలు క్షేత్రం అభివృద్ధిపై సత్వ రమే జిల్లా కలెక్టర్ కు అందించాలని ఆర్డీవో రామలక్ష్మి ప్రజాసంఘాల సమక్షంలో వారికి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా కిరణ్మయి చెన్నయ్య, కార్యదర్శి కోట శ్రీనివా సరావు, ఆదిఆంధ్ర నవ బుద్ధిష్ట్ సొసైటీ అధ్యక్షులు న్యాయ వాది దోవా రమేష్ రాంజీ,సొసైటీ ఉపా ధ్యక్షులు-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి నీలా జోజీబాబు,బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బాపట్ల జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దారం సాంబశివ రావు,అఖిలభారత దళిత గిరిజన సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు యన్నం సురేష్,జై భీమ్ రక్షణ సేన అధ్యక్షులు పేర్లి మోజస్,న్యాయవాది కొనకాల ప్రసాద్,బాపట్ల జిల్లా దళిత నాయకులు కొచ్చర్ల వినయ్ రాజు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు జడ రవీంద్రబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సంరక్షించాలి




దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం పాత తాలూకా కేంద్రం దర్శి మం డల రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం జోన్ కన్వీనర్ ఎ.లెవీ ప్రసాద్ అద్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా శాఖ అద్యక్షులు వాకా జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలు అంటే ఒకటి నుంచి ఐదు తరగతి వరకు మోడల్ ప్రాథమిక పాఠశాల లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలలనే కొనసాగిం చాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తో సంబంధం లేకుండారెండు ఎస్.జి.టి పోస్టులు ఉండే విధంగా ఉండాలని అన్నారు. జాతీయ విద్యా విధానం విద్యా హక్కు చట్టం ప్రకారము అన్ని పాఠశాలలో మాతృభాష మాధ్యమాన్ని కొనసాగించాలని, సిపిఎస్, జిపిఎస్ రద్దు చేయాలని అన్నారు. మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జోన్ కన్వీనర్ ఎ. లెవి ప్రసాద్ మాట్లాడు తూ ప్రాథమిక పాఠశాలను 3 రకాల పాఠశాల లగా విభజించవద్దని ,బేసిక్ లేదా మోడల్ ప్రైమరీ పాఠశాలలు మాత్రమే ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలను ఏర్పాటు చేస్తే , ఇప్పటి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలను ఏర్పాటు చేయడం తగదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శన్ లోని ఐదు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు. దర్శి మండల శాఖ అధ్యక్షులు జి.రంగస్వామి ,ముండ్లమూరు మండల శాఖ అధ్యక్షులు టి.శ్రీనివా సులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కె.మస్తాన్ వలి, మహిళా ఉపాధ్యాయులు మంజుల, కోటేశ్వరమ్మ, దోర్నాల మండల ప్రధాన కార్యదర్శి ఎన్.జాన్, వివిధ మండల శాఖ బాధ్యులు వేమా రమణయ్య, వి.చక్రధర్, జి.వేణు, అమర శ్రీనివాసరావు, లోకిరెడ్డి వెంకటేశ్వర్లు, ఎన్.వెంకటేశ్వర్లు బాషా, కంట శ్రీనివాసులు, మాగులూరి శ్రీనివాసులు, పి.వి.నారాయణ, సుబ్బు కృష్ణ, బండారి వెంకటేశ్వర్లు, నరసింహారావు, భోగిరెడ్డి శ్రీను, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 77ను రద్దు చేయకుండా ఐసెట్ పరీక్ష నిర్వహిస్తే అడ్డుకుంటాం: ఏబీవీపీ

బాపట్ల, మేజర్‌న్యూస్: జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సభ్యులు. బాపట్ల పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పవన్ కుమార్ గత ప్రభుత్వం 2020 లో తీసుకువచ్చినటువంటి జీవో నెంబర్ 77 ను ప్రైవేట్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించాలి అనుకునే పేద విద్యార్థుల పాలిట శాపంగా తయారయ్యింది. ఆనాడు జి ఓ 77 ఆమోదం లోకి వచ్చిన రోజు నుండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎన్నో



ఉద్యమాలను చేసి గత ప్రభుత్వ నాయకులకు నిద్ర లేకుండా చేసింది. అది అలా ఉంచితే ఎలక్షన్ కి ముందు నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తాము ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే జీవో 77 ను రద్దు చేస్తామని తాను చేసిన యువగలం పాదయాత్రలో చాలాసార్లు ప్రస్తావిం చారు. కాగా వారి ప్రభుత్వం వచ్చి 327 రోజులు గడిచినా ఇంకా జి ఓ 77 గురించి పట్టించుకోక పోవడం వారికి విద్యార్థుల మీద ఉన్న చిత్తశు ద్ధి అర్థమవుతుంది. అది అలా ఉంచితే మే 7 2025 న ఐసెట్ ప్రవేశ పరీక్షలు జరగబోతు న్నాయి. ఈ ఒక్క జీవో 77 రద్దు చేయ కుండా ఐసెట్ పరీక్షలు నిర్వహిస్తే ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ ఎంసీఏ చదవాలనుకునే పేద విద్యార్థుల పరిస్థితి ఏంటి అని నేడు ప్రభుత్వాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిలదీస్తుంది. ఐసెట్ పరీక్షలకు ముందే జీవో 77 ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలా రద్దు చేస్తున్నట్టు ప్రకటించకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని ఉద్యమాలను చెయ్యడానికి అయిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వెనకడుగు వెయ్యదని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవో 77ను రద్దు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, చైతన్య, పవన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: వేసవి సెలవులను విద్యార్థులు సృజనాత్మకంగా, ప్రయోజనకరంగా గడపాలన్న లక్ష్యంతో యర్రగొండపాలెం పట్టణంలోని శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందారు. సోమవారం గ్రంధపాలకురాలు కటికల ఝాన్సీ ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సరికొత్త విషయాలను నేర్చుకోవడంలో ఆసక్తి కనబరచాలన్నారు. వారిలోని సృజనాత్మకతను వెలికితీసేలా ఈ శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ముఖ్యంగా చిత్రలేఖనం వంటి కళలు భావ వ్యక్తీకరణకు మాధ్యమంగా నిలుస్తాంయని అన్నారు. శిక్షణ శిబిరంలో మొత్తం 11 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు చురుకుగా పాల్గొని రేఖాచిత్రాలు, రంగులతో కళాత్మకంగా తమ ప్రతిభను చాటారు. శిక్షణా కార్యక్రమంలో పేపర్ ఆర్ట్, ఫ్రీహ్యాండ్ డ్రాయింగ్, రంగుల ఉపయోగం తదితర అంశాలపై విద్యార్థులకు ప్రాథమికంగా అవగాహన కల్పించారు.

## ఈపురుపాలెం స్ట్రయిట్ కట్‌లో మురుగునీరు మళ్లింపు నిలుపుదల చేయాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపురుపాలెం స్ట్రయిట్ కట్‌లో మురుగునీరు మళ్లింపు నిలుపుదల చేయాలని మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఆధ్వర్యంలో రైతులు చీరాల పురపాలక సంఘం పరిధిలోని మురుగునీరు సమస్య గురించి ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్‌ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు మాట్లాడుతూ చీరాల పురపాలక సంఘంలోని మురుగునీరు, డయింగ్ నుంచి వచ్చేటువంటి వ్యర్థములు అన్ని చీరాల దండుబాట మీదగా విజయనగర కాలనీ వద్ద ఈపురుపాలెం స్ట్రెట్కట్లో కలుస్తున్నాయన్నారు. ఈ మురుగునీరు సైట్ కట్లో కలవడం వల్ల రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నార చెప్పారు. ఈపురుపాలెం స్ట్రెట్ కట్ మీద రెండు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని ఈ స్ట్రెట్ కట్‌లో పట్టణ ంలో మురుగు నీరు అంతా చేరి వ్యవసాయ పంటలు దెబ్బతింటున్నాయని చెప్పా రు. కావున అధికారులు స్పందించి మురుగునీరు స్ట్రెట్ కట్ కాలవలో కలవ కుండా చూడాలన్నారు. శ్రీనివాసరావు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో.. కారుతో బీభత్సం..

- మద్యం మత్తులో ఇళ్ల పైకి కారుతో దూసుకెళ్లిన డ్రైవర్
- కారు వదలి మందుబాబులు పరారీ



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొత్తపేట, సంపత్ నగర్ కాలనీ మూడు రోడ్డుల సెంటర్లో మందుబాబులు ఆదివారం అర్థరాత్రి బీభత్సం సృష్టించారు. పూటుగా మద్యం సేవించి కారులో ప్రయాణిస్తూ వాహనాన్ని అదుపు చేయలేక ఇళ్ళ పైకి దూసుకెళ్లారు. దీంతో అక్కడే నివాసం ఉంటున్న ఓ న్యాయవాది ఇంటి ప్రహరీ గోడను కారు ఢీ కొట్టి మరో ఇంటి గోడ మీదకు దూసుకెళ్లిం ది. కారు పాడవడంతో మందుబా బులు బీభత్సంకు స్థానికులు దేహశుద్ధి చేస్తారని భయంతో కారు వదిలిపెట్టి అక్కడ నుండి పరారయ్యారు. ఈ కారు తెలంగాణ రాష్ట్రానికి చెందినదిగా ఉండి టిఎస్04ఇడి5336 నెంబర్ ప్లేట్ ఉంది. ఈ సంఘటనతో భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే రెండవ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు టూ టౌన్ సిఐ నాగ భూషణం అసలు ఈ కారు ఎవరిది? అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు ఎవరు? అసలు ఎం జరిగింది? అనే పలు అంశాల దిశగా విచా రణ చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.